## ఎన్నికల్లో బ్యాలెట్ విధానాన్ని పెట్టాలి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 15 ఏప్రిల్, 2024 | పేజీలు : 06

# జీవితాలలో వెలుగు నింపిన వేగుచుక్క బిఆర్ అంబేద్కర్

## కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:**అనగారిన వర్గాల జీవితాలలో వెలుగు నింపిన వేగుచుక్క బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ప్రజలందరికీ సమాన ఓటు హక్కు కల్పించారని, సమసమాజ స్థాపనే అంబేద్కర్ ధ్యేయమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మహనీయుల జీవిత చరిత్ర నుంచి స్ఫూర్తి పొందాలని అన్యాయానికి, అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని,మహిళలకు సమాన అవకాశాలు కల్పించిన అంబేద్కర్ యువతకు నిజమైన స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ సమావేశ హాల్లో జిల్లా ఎస్సి అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఉన్నత చదువులు చదివి ప్రపంచ మేధావుల్లో ఒకరిగా పేరుగాంచి ఆర్థికంగా,సామాజికంగా ఎంతో వెనుకబడిన అనగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పోరాడి తన మేధా సంపత్తితో తొలి భారత క్యాబినెట్ లో న్యాయశాఖ మంత్రిగా సామాజిక న్యాయం కోసం అనేక సంస్కరణలు తీసుకు వచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో సామాజిక అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని అన్నారు.మహనీయుల జీవిత చరిత్ర నుంచి స్ఫూర్తి పొందాలని, అంబేద్కర్ యువతకు మార్గదర్శనం అన్నారు. దేశ ప్రజలందరికి సమాన ఓటు హక్కు కల్పించారన్నారు. సమసమాజ స్థాపన అంబేద్కర్ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఏ వో యునస్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్,హాస్టల్ వార్డెన్ లు, విద్యార్థినీ విద్యార్థులు ,సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిరస్మరణీయుడు...



## కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. ఆదివారం జై శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించాడని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ అన్ని కులాల వర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. అంటరానితనం కుల వివక్షత పై నిరంతరం పోరాటం చేశాడని గుర్తు చేశారు. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ఫలాలు ఆయన చొరువేనని కొనియాడారు. అంబేద్కర్ గురించి అన్ని పాఠ్యాంశాలలో చిన్ననాటి నుండి చదువుకున్నామని 133 సంవత్సరాలు అయినా ఆయనను ఇంకా లక్ష సంవత్సరాలైనా మనం స్మరించుకుంటూనే ఉంటామని, ఆయనను ఇంకా ఎన్నో తరాలు స్మరించుకుంటూ నే ఉంటామని అన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత, జిల్లా ఫిషరీష్ అధికారి అవినాష్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రజా సంఘాల నాయకులు అంబాల చంద్రమౌళి, సంతోష్ నాయక్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** భారత దేశంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని సమానత్వ దినోత్సవం గా పిలుస్తారని. సామాజిక ,ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు , సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ,ఆర్. అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు.ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి జిల్లా ఎస్పీ సి.హెచ్, రూపేష్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పుష్పాలంకరణ చేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగమును ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగంగా తయారు చేయడానికి అంబెద్కర్ చేసిన కృషిని కొనియడారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానిక కృషి చేశారని చెప్పారు. భారత దేశంలోని కొందరు సమానత్వ దినోత్సవం గా కూడా పిలుస్తారని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం మన కందరికి సూర్తి దాయకమన్నారు.. నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని, ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల అధికారులు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.



# దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి కడియం శ్రీహరి రాజీనామా చేయాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన కడియం శ్రీహరిని కార్యకర్తలు గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి దమ్ముంటే రాజీనామా చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో కడియం శ్రీహరి చేరి అప్పటి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఎన్నో పదవులను అనుభవించి నేడు ప్రభుత్వం మారగానే కేవలం అధికారం, పదవికాంక్షతో కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచి నమ్ముకున్న కార్యకర్తలను మోసం చేశారని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కడియంకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.కడియం శ్రీహరి ఎందుకు పార్టీ మారాడని ప్రజలు గమనించి నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి అందరం కలిసికట్టుగా ఉండి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గులాబి జెండాను ఎగురవేసి కడియంకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కందుకూరి ప్రభాకర్, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నియోజకవర్గ మహిళ ఇంచార్జి మద్దపల్లి సునీత, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యురాలు దొనికెల రమాదేవి, మాజీ మార్కెట్ డైరక్టర్ శాగ నాగరాజు, శివరాత్రి రాజు, బొంగు ఐలయ్య, గని శ్రీనివాస్, శాగ సురేష్, గూడ కిరణ్, కుర్ర కమాకర్ గౌడ్, చీమలపాటి రామారావు, దుబ్బాక అన్వేష్, మహ్మద్ రహీం, కోళ్ల కిరణ్, చంద్రారెడ్డి, శ్రీనివాస్, నరేష్, దిలీప్, మహేందర్, సతీష్, రవి,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ సైకిల్ ఇస్తే కేసులే



**ప్రజాపక్షం, కమలాపూర్ :** కమలాపూర్ మండల పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ సైకిల్ ఇస్తే కేసులు నమోదు చేస్తామని కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ హెచ్చరించారు. కొంత మంది మోటార్ సైకిల్ వాహనాలను రోడ్డుపై మోటార్ సైకిల్ రేసింగ్ పెట్టుకొని ఇతరులకు అసౌకర్యాన్ని కల్పిస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ఇతర మోటార్ సైకిల్ వాహనదారులు అట్టి మోటార్ సైకిల్ సైలెన్సర్, హరన్ మార్పి సౌండ్ పోల్యూషన్ తో వృద్ధులకు, చిన్న పిల్లలకు, మహిళలకు, అనారోగ్యంగా ఉన్న వారికి అసౌకర్యాన్ని కలిగిస్తున్నారు. అలాంటి వ్యక్తులు ఎవరైనా రోడ్డుపై కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇయ్యాలని, వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకొని మోటార్ సైకిల్ ను సీజ్ చేసి న్యాయస్థానంలో పంపడం జరుగుతుందని అన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై చికిత్స పొందుతూ భూక్యా రాహుల్ (16) అనే వ్యక్తి ఆదివారం మృతిచెందాడు. వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామానికి చెందిన రాహుల్ హుస్నాబాద్ నుండి ములుకనూరు వైపు బైక్‌పై వస్తున్నాడు. మండలంలోని మంగళపల్లి బస్టాండ్ వద్ద టిఎస్02 ఇఎ0645/644 నంబరు గల ట్రాక్టర్ డ్రైవర్ గ్రామంలోకి మలుపుతున్నాడు. కాగా ఒక్కసారిగా ట్రాక్టర్‌ను చూసి బైక్‌పై వస్తున్న రాహుల్ సడన్ బ్రేక్ వేయడంతో ట్రాక్టర్ ట్రాలీకి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వస్తున్న రాహుల్‌కు తల, పొట్ట భాగంలో తీవ్ర గాయాలైయ్యాయి. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి తరలించగా ఆదివారం ఉదయం మృతిచెందాడు. మృతుని తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపాడు.

## కాంగ్రెస్ భౌతిక దాడులు సరికాదు... ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/తొర్రూరు :** కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులు చేయడం సరికాదని మాజీ మంత్రి, పాలకుర్తి మాజీ ఎంఎల్ఏ ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన రైతు, బిఆర్ఎస్ కార్యకర్త ఎండి అక్బర్‌పై కాంగ్రెస్ నాయకులు భౌతిక దాడులు చేయడం వలన అక్బర్ తీవ్రంగా గాయపడటంతో తొర్రూరులోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న దయాకర్‌రావు ఆసుపత్రికి వచ్చి బాధితున్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి దాడులకు పాల్పడలేదని, కేవలం అధికార దాహంతో కాంగ్రెస్ నాయకులు దాడులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఎవరూ అధైర్యపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో తొర్రూరు జెడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ తొర్రూరు మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, అంకూస్, ఉన్నారు.

## వన దుర్గమ్మ...మమల్ని దీవించమ్మ



**ప్రజాపక్షం/పాపన్నపేట:** వన దుర్గమ్మ మమ్మల్ని దీవించమ్మ అంటూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. .ఎండ సైతం లెక్కచేయకుండా భారీ సంఖ్యలో అమ్మవారి క్షేత్రానికి భక్తులు తరలి వచ్చారు. పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత సన్నిధి భక్తులతో నిండిపోయింది. ఆదివారం సెలవు దినం కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వనదుర్గమ్మ దర్శనానికి తరలిరావడంతో ఆలయ పరిసరాలలో ఉన్న ప్రభుత్వ, ప్రవేట్ సత్రాలన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు ముందుగా చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి, వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ళ, మేళ తాళాలతో బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. మమ్మేలుమాయమ్మ.. ఏడుపాయల వనదుర్గమ్మ తల్లీ, అంటూ భక్తులు వేడుకున్నారు. ఆలయ అర్చకులు శంకర శర్మ పార్థివ శర్మ, మురళీ శర్మ, పార్థీవ శర్మలు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరాల్లోని షెడ్లు, పచ్చని చెట్ల కింద భోజనాలు చేసి ఇళ్లకు తిరుగుపయనమయ్యారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## వారసత్వ రాజకీయాల కోసమే కాంగ్రెస్ బిఆర్ఎస్ పోటీ



**ప్రజాపక్షం/టేక్మాల్:** వారసత్వ రాజకీయాల కొరకే కాంగ్రెస్ టిఆర్ఎస్ పోటీ పడుతున్నాయని బిజెపిఓబీసీ జాతీయ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. మండల పరిధిలోని పల్వంచ శివారులో సమావేశానికి హాజరై ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం గత10 సంవత్సరాలలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని నిరుపేదల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని 370 ఆర్టికల్ రద్దు,ట్రిపుల్ తలాక్, రైతులకు గిట్టుబాటు ధర, మహిళలకు 33 రిజర్వేషన్, గత 530 సంవత్సరాలుగా పరిష్కారం లేని అయోధ్య ఆలయ నిర్మాణం లాంటి అంశాలను సాధించేందుకు బిజెపి తీవ్ర కృషి చేసిందని ఆయన అన్నారు. తీవ్రవాదంపై ఉక్కు పాదం మోపి జమ్ము కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించిందని దేశ పురోగతి కొరకు సంచలనాత్మక నిర్ణయాలు తీసుకొని ప్రపంచ దేశాలలో విశ్వ గురువుగా భారత దేశాన్నినిలబెట్టడానికి మోదీ కంకణం కట్టుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ వెంకటరమణ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు గంగారం విజయపాల్, రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ సంగప్ప, అలె భాస్కర్, పెద్దల గంగారెడ్డి ,గోదావరి అంజిరెడ్డి ,అరుణతార ,జిల్లా నాయకులు శామయ్య, రెడ్యానాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్ మండల నాయకులు సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థులకు దుస్తులు అందజేత



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ పరిధి 56వ డివిజన్ వడ్డేపల్లిలోని ఒయాసిస్ అనాథ ఆశ్రమంలో విద్య ఫౌండేషన్ సభ్యుడు, విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు వెలుదండి లీల 60వ జన్మదిన సందర్భంగా 40 మంది అనాథ విద్యార్థులకు రూ. 30 వేల విలువైన నూతన వస్త్రాలను అందించి అన్నదానం నిర్వహించారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ఒద్దిరాజు చంద్రప్రకాష్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వంశీకృష్ణ, న్యూరోసర్జన్ డాక్టర్ రాజేశ్వరి, నర్సింగరావు ఫౌండేషన్ సభ్యులు కొక్కుల కృష్ణ, ఉదయశ్రీ, ప్రభాకర్, గజ్జల స్వరూపరాణి, పల్లె రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో



**ప్రజాపక్షం/కాజీపేట:** రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి కాజీపేట మండలంలోని రాంపూర్ గ్రామంలో 347 సర్వే నెంబర్ భూపోరాట కేంద్రంలో సిపిఐ కాజీపేట మండల కార్యదర్శి మునిగాల బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుక బడిన బడుగు బలహీన వర్గాలను ముందు వరుసలో నిలిపేందుకు రిజర్వేషన్‌లు కల్పించిన మహా వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు కొయ్యడ కుమార్, పద్మ,లక్ష్మి, మునిగాల యాదగిరి, బి.స్వరూప, అలువాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అతిగాశబ్దం వచ్చే వాహనాలపై కఠినచర్యలు : హరిత



**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరుమండలంలోని వివిధవాహనదారులు తమవాహనాల సైలెన్సర్‌లను తీసి అతిగాశబ్దం వచ్చే సైలెన్సర్‌లను బిగించి అతివేగంగా ప్రయాణించడమే కాకుండా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడంవలన చిన్నపిల్లలకు,వృద్ధులకు,శబ్దం కాలుష్యంతో భయబ్రాంతులకు గురై అనారోగ్యాలకు దారితీయడంతోపాటు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వేలేరు ఎస్సై హరిత ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. వాహనదారులు తమతమ వాహనాలకు సంబందించిన సరైనద్రవపత్రాలను తమవెంట ఉంచుకోవాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** 25 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు అపూర్వంగా కలిసి ఆత్మీయంగా నిర్వహించిన సంఘటన బచ్చన్నపేటలో ఆదివారం చోటు చేసుకుంది. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 199899 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతి స్పోర్ట్స్ క్లబ్, స్నేహ పరపతి సంఘం ద్వారా రానున్న రోజులలో మండల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.

## జలంధర్‌కు ఉగాది మహానంది జాతీయ పురస్కారం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు గడ్డం జలంధర్‌కు ఉగాది మహానంది జాతీయ పురస్కారం వరించింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక హైదరాబాద్ త్యాగరాయగాన సభలో ఉగాది మహానంది జాతీయ పురస్కారాన్ని జలంధర్‌కు అందజేశారు. మహానంది మెడల్ శాలువాతో ఘనంగా సత్కరించారు. జాతీయ పురస్కారం రావడం పట్ల పలువురు జలంధర్‌కు అభినందనలు తెలియజేశారు. ప్రముఖ సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ పాటుపడాలి

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ పాటు పడాలని మంత్రి సీతక్క తనయుడు సూర్య, కాంగ్రెస్ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీ పంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా అంబే ద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావే శంలో సూర్య, ప్రవీణ్‌లు మాట్లా డారు. అంబేద్కర్ అందరికి ఆదర్శ నీయమని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని భావి తరాలు పాటిం చాలని అన్నారు. దేశ భవిష్యత్తు అవసరాలను ముందే గ్రహించి వాటి పరిష్కారం కోసం మార్గా లను రాజ్యాంగంలో పొందుపరి చిన దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం అందరికి ఆదర్శనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు, ములుగు పట్టణ ఉపాధ్యక్షుడు బోడ సతీష్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోడ రాజు, మైనార్టీ సెల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే



ప్రజాపక్షం/జఫర్గడ్ : జఫ్ఫర్గఢ్ మండలం ఉప్పు గల్లు గ్రామ వాసి మామిండ్ల ఎల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించిన స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా జఫర్గడ్ మండల వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య అత్త మామిండ్ల ఎల్లమ్మ మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుద ర్శన్ పిఎసిఎస్ చైర్మన కరుణాకర్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు నాయకులు రాజేష్ నాయక్ సత్తిరెడ్డి కుల్ల రాజు పాల్గొన్నారు. ఫార్మ ర్సించిన ఎంపీ అభ్యర్థి జాఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ కొడారి లక్ష్మి కనకయ్య తల్లి ఎల్లమ్మ మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుం భాన్ని పరామర్శించిన బీజేపీ పార్టీ వరంగల్ పార్ల మెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

## అగ్నిమాపక జెండాను ఆవిష్కరించిన కేంద్రాధికారి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాధికారి ఎండి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో కేంద్రంలో అగ్నిమాపక శాఖ జెండాను ఆవిష్కరించి అగ్ని ప్రమాదంలో మరణించిన అగ్ని ప్రమాదంలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది ఆత్మ శాంతించాలని కోరుతూ మౌనం పాటించి నివాళులు అర్పించారు. వార వస్త్రాల్లో భాగంగా అజ్ఞాత కేంద్రంలో అగ్నిమాపక సిబ్బంది ఉపయోగించే పరికరాలను స్టాల్‌గా ఏర్పరిచి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నగేష్, రమేష్, భార్గవ్, సురేందర్, ధన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ పట్టాభి రామాలయం



ప్రజాపక్షం/గణపురం: గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముస్తాబ యింది. ఎంతో ప్రాముఖ్యత ఉన్న పట్టాభి రామాల యంలో భద్రాచలంలో నిర్వహించే విధంగా ఇక్కడ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈనెల 13 నుండి కార్యక్రమాలు తొల్లక్కంతో ప్రారంభం కాగా శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 17న స్వామివారి కళ్యాణోత్సవం జరగనుంది. అనం తరం ప్రతిరోజు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ23వ తేదీన పవళింపు సేవతో బ్రహ్మోత్స వాలు ముగియనున్నాయి. బ్రహ్మోత్సవ కార్యక్రమా లను వేద పండితులు గోవర్దన దుర్వాస చార్యులు వేణు గోపాలాచార్యులు శ్రీనివాసచార్యులు శాస్త్రోక్తంగా క్రతు వులు నిర్వహించనున్నారు. పది రోజులపాటు నిర్వ హించే బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల పల్లి గోవర్దన్ గౌడ్, శ్రీరామ భజన మండలి ఆధ్వ ర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీరామనవ సంద ర్భంగా పెద్ద ఎత్తున భక్తులు సీతారాముల కల్యాణానికి హాజరుకానున్నారు.

## క్రీడాకారులు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: క్రి కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ ఉచిత శిక్షణ హెచ్‌సిఏ సహకారంతో నిర్వ హిస్తున్న క్రీడలను క్రీడాకారులు సద్విని యోగం చేసుకోవాలని ములుగు జిల్లా కేంద్రంలో క్రికెట్ ఉచిత శిక్షణ నిర్వహిం చినట్లు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ధనసరి సూర్య జె హనుమాన్, క్రికెట్ క్లబ్ కార్యదర్శి, హెచ్‌సిఏ సభ్యులు లక్ష్మణ్‌బాబు ఒక ప్రకటనలో తెలి పారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సిఏ) అధ్యక్షుడు జగన్మోహన్‌రావు సహకారంతో వేసవికా లంలో ఈ నెల 20వ తేదీ నుండి సమ్మర్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆదివారం అసోసియేషన్ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలి కాలంలో ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటుచేసి నిర్విరామంగా క్రీడాకారులకు క్రీడా పోటీలను అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు క్రీడా ప్రతిభను పెంపొందించేందుకు గాను జిల్లాలలో క్రికెట్ క్రీడాకారులకు అండర్ 16, అండర్ 19, అండర్ 23, పురుష, మహిళ క్రీడాకారు లకు క్రికెట్ కోచ్ పైడిమల్ల సందీప్ నేత నిర్వహించను న్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించి ప్రత్యేకమైన శిక్షణ అందించి జాతీయ, అంత ర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## 24 గంటల్లో దొంగతనాన్ని ఛేదించిన నెక్కొండ పోలీసులు




ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండలంలోని అప్పల రావుపేటలో ఈ నెల 11న తిప్పని వీరభద్ర ఇంట్లో పట్ట పగలు దొంగతనం జరిగిన విషయం విధితమే వీరభ ద్రయ్య అతని భార్య ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఫింగర్ ప్రింట్లు టీం ఇంటెలిజెన్స్ అన్ని విభా గాల వారు వెంటనే స్పందించి చాకచక్యంగా దొంగను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సిఐ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్‌లు వివరాలు తెలిపారు. నిందితుడు దంతాల రవి ఇతను అప్పలరావుపేట గ్రామంలో గత 18 సంవత్సరాల నుండి చర్చిలో ఫాదర్‌గా చేస్తూ తిప్పని వీరభద్రయ్య అతని భార్య ప్రమీలకు చాలా సన్నిహితంగా ఉంటూ కుటుంబంలో ఒకడిగా మెదు లుతూ భద్రయ్య ప్రమీల ఉపాధి పనికి వెళ్ళిన సమ యంలో ఇంటి తాళం ఎక్కడ పెడతారో తెలిసిన దంతాల రవి ఇంట్లోకి పోయి ఆరు తులాల బంగారం, రూ.60వేల 200 నగదును దొంగలించి ఏమి తెలియన ట్లుగా తాళాలు యధా స్థానంలో పెట్టారని, బాధితులు వీరభద్రయ్య ఫిర్యాదు మేరకు నిందితున్ని అలంకానిపే టలో పట్టుకొని నగదు, బంగారాన్ని రికవరీ చేసి కేసు నమోదు చేసినట్లు నెక్కొండ సిఐ తెలిపారు.

## సిఎస్ఐ చర్చి ఆవరణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 జయంతి వేడుక లను పురస్కరించుకొని స్థానిక భూపాలపల్లి సిఎస్ఐ చర్చి ఆవరణంలో అంబేద్కర్ చిత్రపటానికి సిఎస్ఐ పాస్టేట్ చైర్మన్ రెవరెండ్ ఎం.కనకరత్నం, సెక్రెటరీ దుప్పటి మొగిలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు మన మందరం స్వేచ్ఛ గా జీవిస్తున్నారంటే దానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టేట్ ట్రెజరర్ పి వినోద్ రావు, స్టీవార్డ్ ఎం ఇమాన్యుల్, పిసి మెంబర్ రవికుమార్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## నానమ్మను కత్తితో పొడిచి చంపిన మనుమడు



ప్రజాపక్షం/జఫర్గడ్ : జఫర్గడ్ జఫర్గడ్ మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో దారుణం చోటుచేసు కుంది కుటుంబ కలహాలతో నాన మ్మను కత్తితో పొడిచి చంపిన సొంత కొడుకు కొడుకు ఎస్సై రవి యాదవ్ వివరాల ప్రకారం శని వారం రాత్రి ఉప్పుగల్ గ్రామంలో మామిండ్ల ఎల్లమ్మ వయస్సు:65 ఆమె కోడలు మామిండ్ల రజిత (అత్త కోడళ్ల) ఇద్దరు మధ్య కుటుంబ సమస్యలను గురించి గొడవ జరుగుతున్న క్రమంలో రజిత చిన్న కొడుకు కత్తి తీసుకుని వల్ల నానమ్మ ను ఛాతి లో పొడవుగా ఆమె కు తీవ్ర గాయాలయ్యాయి ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆమె ను వెంటనే ఆసుపత్రికి తరలించే క్రమంలో ఊరు చివర కు వెళ్లే సరికి ఆమె చనిపోవడం జరిగింది. మృతురాలి భర్త ఐలయ్య ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అక్రమ మట్టి తరలింపుపై ఐబి అధికారుల ఉక్కు పాదం

ప్రజాపక్షం/గణపురం : గణప సముద్రం సరస్సు నుండి ఇష్టారా జ్యంగా మట్టి తరలిస్తున్న వారిపై ఐబీ అధికారులు ఉక్కు పాదం మోపారు. గత నాలుగు రోజులుగా సరస్సు నుండి రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున మట్టి తరలిస్తుండడంతో ఐబీ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో రంగంలోకి దిగిన ఐబి డిఈఈ బసవ ప్రసాద్ గౌడ్ సరస్సు పరిసరాలను పరిశీలించి మట్టి తరలించినట్టు గుర్తిం చారు. దీంతో గణపురం తహసిల్దార్ మురళీధర్ రావు, ఎస్ఐ మచ్చ సాంబమూర్తి లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇలాంటి అనుమతులు లేకుండా సరస్సు నుండి అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని డిఈఈ బసవ ప్రసాద్ గౌడ్ హెచ్చరిం చారు.

## ట్రాక్టర్ ఓనర్స్ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్



ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలకేంద్రంలోని ట్రాక్టర్ ఓనర్స్ సంఘం అధ్యక్షునిగా కొక్కు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని ట్రాక్టర్ యజమానుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ట్రాక్టర్ యజమానులు కమిటీని కగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షుడిగా కన్నెబోయిన ఐలయ్య యాదవ్, రాంమ్మోహాన్ రావు, ఉపాధ్యక్షునిగా ఎండి షఫి, ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఉస్మాన్ ఖాన్,కోశాధికారిగా కూరతోట మహేష్, చిలుముల రాం చంద్రం, కార్యవర్గ సభ్యులుగా సోనారి రవి, కొక్కు రాకేష్, సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజాపక్షం/మహాదేవపూర్: అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దా మని కుల సంఘాల నాయకులు అన్నారు.ఆదివారం మండలకే ంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బెల్లం పెల్లి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద బాబా సాహెబ్ అంబే ద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనం తరం కుల సంఘాల నాయకులు మాట్లడుతూ జీవించినంత కాలం దేశం,సమాజం కోసం కష్టపడి బలహీన ప్రజలతో పాటు అందరి అభివృద్ధికోసం నిరంతరం పోరాటం చేసి అందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. నైతిక విలువలు,ఆదర్శమైన జీవితంతోనే ప్రపంచ వ్యాప్తంగా ఆయ నను స్మరించుకుంటున్నారని అన్నారు. కుల వ్యవస్థను రూపుమాపి అందరూ సమానమనే లక్ష్యంగా ఆయన చేసిన పోరాటం అద్భుత మిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు మాజీ సమితి అధ్యక్షుడు ప్రేమానందం,అడప రాజయ్య, దేవ రావు, గడ్డం స్వామి, సముద్రాల తిరుపతి, నల్లబాగ ధర్మయ్య, లింగాల రామయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామానికి చెందిన 20 మంది బిజెపి,బిఆర్ఎస్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సారెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి,మన్నే కళ్యాణ్,లక్ష్మారెడ్డి,మోహన్ రెడ్డి, సుధాకర్, నరేష్, వేణు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

## రోడ్లపై ధాన్యం ఆరబోయద్దు...ఎస్ఐ

**ప్రజాపక్షం/రామాయంపేట:** రోడ్లపై వరిదాన్యం ఆరబోయవద్దని రామాయంపేట ఎస్ఐ రంజిత్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రైతులు కోసిన పంట దాన్యాన్ని రోడ్లపై ఇష్టారాజ్యంగా పోయడం వల్ల ప్రమాదాలు సంబవిస్తున్నాయని అన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి రోడ్లపై దాన్యాన్ని ఆరబోస్తే ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అందరూ సామాజిక బాద్యతతో వ్యవహరించాలని సూచించారు.

## కార్మిక హక్కుల కోసమే పార్లమెంట్ బరిలో....



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** కార్మిక హక్కుల పరిరక్షణ కోసమే పార్లమెంట్ బరిలో నిలవాలని నిర్ణయించుకున్నామని భవన నిర్మాణ రంగం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండ భూదేవి గార్డెన్‌లో జరిగిన బిఎన్ఆర్‌కెఎస్ జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన కార్మికులకు న్యాయమైన హక్కులను నెరవేర్చలేదని అన్నారు. కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు కార్మికుల హక్కులను పూర్తిగా విస్మరించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఆర్‌కెఎస్ నాయకులు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతమే దేశానికి దిశ నిర్దేశం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భారతదేశంలో ప్రజలందరు సమానమేనని కుల,మత, జాతి వర్గ బేధాలు లేని సమసమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఆయన ఆశయాలను ఆచరించినపుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని మండల యువ నాయకులు నల్లగోని వేణు, అఖిల్ మాల అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బచ్చన్నపేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింగసాయి, రసూల్, రాకేష్ మాల, కార్తీక్, సూర్య, సూర్య ప్రకాశ్, చానిక్య, వెంకటేష్, స్టాలిన్, కాసర్ల సాయి, పాల్గొన్నారు.

**తమ్మడపల్లిలో...**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని తమ్మడపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి యువ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల యువ నాయకులు అఖిల్ మాల, అజయ్ పద్మశాలి, నల్లగోని వేణు, కర్రె ప్రశాంత్, నవీన్, సాయి, పాల్గొన్నారు.

# మహిళలు ఆదిశక్తి స్వరూపులు




**ప్రజాపక్షం/గజ్వేల్ :** మహిళలు ఆదిశక్తి స్వరూపులని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ వాసవి క్లబ్, మహిళా విభాగం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐత రత్నాకర్ గుప్త, జిల్లా అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, గవర్నర్ డాక్టర్ సుధారాణి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, రాష్ట్ర కార్యదర్శి నాగరాణిలతో కలిసి ఆయన మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా ఆర్యవైశ్య యువత, ఆర్యవైశ్య మహిళలు సైతం అన్ని రంగాల్లో ముందుంటున్నట్లు స్పష్టం చేశారు. విద్యా వ్యాపార రంగాలతో పాటు రాజకీయ, సామాజిక సేవలో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆర్యవైశ్యులు సకలగుణ సంపన్నులని, న్యాయ, ధర్మబద్ధమైన వ్యాపారం వారికే సాధ్యమని పేర్కొన్నారు. నిష్కల్మషమైన మంచి మనస్తత్వం, సేవాభావం, దాతృత్వం కలిగిన గజ్వేల్ ఆర్యవైశ్యులతో తనకు నాలుగు దశాబ్దాలుగా ఎంతో సాన్నిహిత్యం ఉన్నట్లు స్పష్టం చేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం కృషి, పట్టుదలతో ఎవరిపై ఆధారపడకుండా తమ కష్టాన్ని నమ్ముకుంటూ నిజాయితీగా సంపాదించే ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. అయితే వారు సంపాదించిన డబ్బులో కొంత దానధర్మాలు, సేవా కార్యక్రమాలు చేసి శ్రీ వాసవి మాత ఆశీస్సులు పొందుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విషయంలోనూ తనకు ఆర్యవైశ్యులు ఎంతో అండగా నిలిచారని, నాచగిరి ఆర్యవైశ్య సత్ర నిర్మాణానికి తన వంతు సహకారం అందించగా, వారి రుణం ఏమిచ్చినా తీర్చుకోలేనని అన్నారు. తనపై ఎప్పుడూ అదే ప్రేమ, అనురాగం ఉండాలని, అయితే వారి కష్టసుఖాలలో తాను ఎప్పుడూ భాగస్వామి కానున్నట్లు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందని, ఆర్యవైశ్యులు చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని వివరించారు. వాసవి క్లబ్ అధ్యక్షు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, మహిళా విభాగం అధ్యక్షులు తొడుపునూరి శారద, కౌన్సిలర్ శ్రీనివాస్ గుప్త, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి గుప్త, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావికంటి చంద్రశేఖర్ శేఖర్ గుప్త, ఆల్ ఇండియా వైశ్య ఫడరేషన్ జిల్లా అధ్యక్షులు సంతోష్ గుప్త, వైశ్య సంఘం జిల్లా బాద్యులు అత్తెల్లి లక్ష్మయ్య గుప్త, శ్రీనివాస్ గుప్త, భద్రయ్య గుప్త, ఓంకార్ గుప్త, గోలి సంతోష్ గుప్త పాల్గొన్నారు.

# చదువుతోనే విశ్వ విజేతగా నిలిచారు అంబేద్కర్..



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** చదువుకోవడం వల్లనే అంబెద్కర్ ప్రపంచ విజేతగా నిలిచారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్ర రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ హాలులో ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన జడ్జి మాట్లాడుతూ దేశంలోని ప్రతి వ్యవస్థ రాజ్యాంగానికి లోబడి పనిచేస్తుందని అన్నారు. భారత దేశ నిర్మాణానికి రాజ్యాంగం పునాది లాంటిది అని అన్నారు. దేశ న్యాయవ్యవస్థ రాజ్యాంగ పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తుందని జడ్జి తెలిపారు. ప్రతీ పౌరుడు రాజ్యాంగం కల్పించినటువంటి ప్రాథమిక హక్కులను గురించి అవగాహన కలిగి వుండాలని, అదేవిధంగా పౌరులు తమ యొక్క ప్రాథమిక విధులను కూడా తెలుసుకొని పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పోక్సో కోర్టు పి.పి. విష్ణువర్ధన్ రావు, శ్రీనివాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సెల్ శ్రీమతి ప్రియాంక, శ్రీమతి సుధారాణి, ఎస్సై శ్రీమతి సంధ్యారాణి, తెలంగాణ బి సి సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షులు శేఖర్ నాని, విద్యావంతుల వేదిక నాయకులు రాదండి దేవేందర్, బుద్దిస్టు సొసైటీ అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు కోలా శ్యామ్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు ముద్దమల్ల భార్గవ్, పి.ఆర్.టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, మాల మహానాడు నాయకులు జోగుల సమ్మయ్య, ప్రజాసంఘాల నాయకులు గట్ల రాజన్న, నక్క తిరుపతి, ఎంప్లాయిస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు బౌత్ విజయ్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించి... వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలి...




**ప్రజాపక్షం/నర్సంపేట:** మతోన్మాద బిజెపి ఓడించి... వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య అన్నారు. నర్సంపేట సిపిఎం పార్టీ పట్టణ కమిటి ఆధ్వర్యంలో వాసవికల్యాణ మండపంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ఎంఎస్‌పి ఇస్తానని, నిరుద్యోగులకు ప్రతియేటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తానని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతానని, విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి భారతదేశంలోని పేదలందరికి 15లక్షలు ఉచితంగా వారి బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తానని దేశంలో అవినీతి లేకుండా చూస్తానని వాగ్దానాలు ఇచ్చారన్నారు. వ్యవసాయ రంగానికి చేయూతనియాల్సింది పోయి కార్పోరేటీకరణ చేయడం కోసం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తే దానికి సంవత్సర కాలంగా సుమారు 750మంది రైతులు ప్రాణత్యాగం చేసి వేలాది మంది రైతులు ఉద్యమాలు చేస్తే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి యాజమాన్యాలకు కార్పోరేట్ శక్తులకు దోపిడి చేసే విధంగా చట్టాలు మార్చిన చరిత్ర బిజెపికి ఉందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటి సభ్యులు నమిండ్ల స్వామి, అనంతగిరి రవి, పట్టణ కమిటి సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఎండి ఫరీదా, రుద్రారపు లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తట్టుకోలేక ఉరివేసుకోని ఒకరు మృతి



**ప్రజాపక్షం/నర్సంపేట:** అప్పుల బాధ తట్టుకోలేక ఉరివేసుకోని ఒకరు మృతిచెందిన సంఘటన నర్సంపేట పట్టనంలో చోటుచేసుకున్నట్లు సీఐ రమణమూర్తి తెలిపారు. సిఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట పట్టణంలోని సర్వాపురంకు చెందిన సంపంగి వెంకటేశ్వర్లు (30) సిమెంట్ బ్రిక్స్ తయారుచేస్తూ కాలం వెళ్లదీస్తున్నాడు. వ్యాపారం సరిగా నడవక అప్పులు బాగా కావడంతో తీవ్రమనోవేధనకు గురై తన ఇంట్లోనే శనివారం రాత్రి ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకున్నారు. వెంకటేశ్వర్లు తల్లి విజయ వెళ్లి చూసేసరికి ఉరివేసుకోని ఉండడంతో కేకలు వేయడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకోని ఉరినుండి మృతదేహాన్ని తప్పించి పంచానామ నిర్వహించి పోస్టుమార్టంకు తరలించారు. మృతుడికి భ్యా లావణ్య ఉంది. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## ధర్మసాగర్‌లో



**ప్రజాపక్షం/ధర్మసాగర్:** హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలము లోని17గ్రామల్లో ప్రపంచ మేధావి 133వ అంబేద్కర్ జయంతి ఉత్సవాఉలు వివిధ రాజాకీయా పార్టీ నాయకులు ౖజాసంఘుల నాయకులు యువతి యువకులు అంబేద్కర్ చిత్రపట్రానికి పూలమాలవేసి అధివారం ఘనముగా జరుపుకున్నారు.ఈకార్యక్రమములో పెద్దపెండ్యాల సిపిఐ నాయకులు రాజారపు రత్నం,పెద్దపెండ్యాల సిపిఐ గ్రామశాఖ కార్యశర్శీ గోకల రాజయ్య,దేవన్న,గట్టయ్య,తదితరులు పాల్గోన్నారు.ఈ కార్యక్రమములో కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్, స్వామి, అఖిల్, పాల్గోన్నారు.

## హసన్‌పర్తిలో



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి, మహనీయుడని, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంబేద్కర్ ముందు చూపే కారణమని ఎల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్ర తిరుపతి అన్నారు. 65వ డివిజన్‌లోని ఎల్లాపూర్ బస్టాండ్ సెంటర్ వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రకాష్, ఉపాధ్యక్షుడు రేణుకుంట్ల రాజయ్య, ఎర్ర సుదర్శన్, పరశురాములు, అమరేందర్, లింగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

**భీమారం బస్టాండ్ సెంటర్‌లో**

55వ డివిజన్ భీమారం బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు బోధిస్టార్స్ సొసైటీ కన్వీనర్ సంగాల రాజమౌళి అధ్యక్షతన నిర్వహించగా స్థానిక కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బూర సారంగపాణి, డివిజన్ అధ్యక్షుడు సంగాల ప్రేమ్‌కుమార్, ఫిలోషిప్ అవార్డు గ్రహిత గాజాల గోవర్ధన్, పాల్గొన్నారు.

## సంగారెడిలో

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డిలో మాజీ మంత్రి హరీష్‌రావు ఆద్వర్యంలో ఘనంగా డాక్టర్ అంబెద్కర్ 133 జయంతిని జరుపుకున్నారు. సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి హరీష్‌రావు , స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లు పూల మాలాలు వేసి నివాళులర్పించారు.

## ఏటూరు నాగారంలో



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరునిదిని టిఎమ్ఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. టీయూడబ్ల్యూజే.ఐజేయు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గంపల శివకుమార్ అన్నారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరంప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి అఫ్జల్ పాషా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసిప్రతి ఒక్కరికి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాలను పంపిణీ చేశారు. కులాల పండుగ కాదు. వర్గాల పండుగ కాదు కంచముల మెతుకులు కలిపి కడుపు నిండా తింటున్న మనస్సుల పండుగ అంబేద్కర్ అజాత శతృవు ఒక సంస్కర్త. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్. తెలంగాణ మాల మహానాడు. ఎమ్మార్పీఎస్ నేతకాని హక్కుల పోరాట సమితి, బీసీ హక్కుల పోరాట సమితి, డీఎస్పీ, అంబేద్కర్ వాదులు, మేధావులు, నాయకులు, పాల్గొన్నారు.

## పరకాలలో



**ప్రజాపక్షం/పరకాల:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, ఆయన ఆశయాల సాధనలో కలిసి నడవాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని పరకాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ మన దేశంలో జన్మించడం భారత జాతి చేసుకున్న అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సంగెంలో



**ప్రజాపక్షం/సంగెం:** నవ భారత వైతాళికుడు, విశ్వ మానవుడు.. సామాజిక సమత స్ఫూర్తి.. సమున్నత విజ్ఞానమూర్తి.. బడుగుల దీప్తి.. అణగారిన వర్గాల ఆశాజ్యోతి.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండేటి బాబు, మెట్టుపల్లి రమేశ్, సునీల్, అనిల్, శేఖర్, రాజు, రాజేష్, లవ్‌కుమార్, శంకర్, జనగాం రమేశ్, సదయ్య, ఏపీఆర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు సీనియర్ నాయకులు కట్ల శంకరయ్య, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, పిఎసిఎస్ చైర్మన్ కన్నె బోయిన కుమార్ యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, ఎంపిటిసి మోటాపోతుల శంకర్, జిల్లామార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోల్సాని లక్ష్మీనరసింహారావు, పాల్గొన్నారు.

## వేలేరులో



**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరుమండలంలోని వివిధ గ్రామాలలో భారతరాజ్యాంగనిర్మాత డా,బిఆర్ అంబేద్కర్ 133 జయంత్యోత్సవాలు ఘనంగా నిర్వహించగా మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సంపత్ ఆద్వర్యంలో పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈసంధర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షుడుగా సోంపెల్లి చంద్రమౌళి,ఉపఅధ్యక్షుడుగా కూరపాటి శ్రీనివాస్,ప్రధానకార్యదర్శి బొల్లం ప్రభాకర్,సంయుక్తకార్యదర్శి సింగసారపు రమేశ్,కోశాధికారి మూడపు సాంబరాజు ఎన్నికయ్యారు కార్యక్రమంలో విగ్రహప్రతిష్టాపన కమిటి సభ్యులు కోడూరి రవి,మొగిలిచెర్ల చంద్రమౌళి,గడమల్ల మొగిళి,ఎంపిటిసి సంధ్యభూపతి,ఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్,కారోబార్ సిద్దేశ్వరకళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరావుపేటలో




**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జడ్పి చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మ ణ్‌ల ఆదేశాల మేరకు గోవిందరావుపేట మండల పస్రా గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, ఎంపిటిసి వెలిశాల స్వరూప, మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, నాయకులు లకావత్ చందులాల్, పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్‌లో



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కరీమాబాద్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ బాత్ అంబేద్కర్ భవన్ ప్రాంతంలో భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భూమల అంబేద్కర్ భవన్ కమిటీ అధ్యక్షులు నీలం మల్లేషం, కడారి కుమార్, రవ్వబాయి, మహిళా మండలి అధ్యక్షులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండలంలోని కేశవాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు కొయ్యల రమేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మహనీయులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు కొయ్యల రమేష్ మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు జరుపుకోవడం ద్వారా మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చని అన్నారు. వారు చూపిన మార్గంలో విద్యార్థులు, యువత ముందుండి ఈ దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కొడకండ్ల చలం, బొడ్డు బాబురావు, పాల్గొన్నారు.

## జయశంకర్ భూపాలపలిలో



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి అధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి అంబెడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి, రూరల్ అధ్యక్షులు ఇచ్చంతుల విష్ణు, జిల్లా నాయకులు తుమ్మేటి రామ్ రెడ్డి, మందల రఘునాథ్ రెడ్డి, మాచనవేని రవీందర్, సుధాటీ వేణు రావు, దళిత మొర్చా నాయకులు బోట్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో



**ప్రజాపక్షం/ వరంగల్:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ అని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటపాముల వెంకట్రాములు అన్నారు. 133వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోని వరంగల్ కొత్తవాడలోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు చందా రామకృష్ణ, కానుగంటి మోహన్‌రావు, గొట్టిపల్లి హేమ సుందర్‌రావు, ఆడెపు రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో...**


డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకోని వరంగల్ శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మౌటం శివకుమార్, సంతోష్, రాజు, అభిరామ్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్‌లో



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల వ్యాప్తంగా ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో అంబేద్కర్ రక్షక్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ హాజరై అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా నస్కల్ నార్లాపూర్ గ్రామాలలో జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గేమ్సింగ్, ఎంపీటీసీ లలితా రవి, మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, జై భీమ్ సంఘ అధ్యక్షులు రాజు, విద్యసాగర్, దుబాసి సంజీవ్ లద్ద నర్సింలు పాల్గొన్నారు.

# ముత్తిరెడ్డి అక్రమాలపై చర్చకు సిద్ధం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ మాజీ ఎంఎల్ఎ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి భూ ఆక్రమాలపై తాను చర్చకు సిద్దం ఆయన తనపై చేసిన ఆరోపనలు నిరూపించాలనుకుంటే అంబేద్కర్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా అని జనగామ మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్, బిఆర్ఎస్ నాయకురాలు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం జనగామలోని తన నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో అమె మాట్లాడారు. చిటకోడూరులోని తన భూమిలో అక్రమంగా బాట వేసేందుకు ప్రయత్నించగా తన కొడుకు ఫిర్యాదు చేస్తే కోర్టులో కేసు నడుస్తుందన్నారు. తాను దళితుల ఇండ్ల స్థలాల భూమి తిరిగి తీసుకున్నానని నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు. నిరూపించాలనుకుంటే జనగామ చౌరస్తాకు రావాలని లేకుండా నిరాదరమైన ఆరోపనలు మానుకోవాలన్నారు. ఇన్నాళ్లు ఒకే పార్టీలో పనిచేస్తున్నామని ఊరుకున్నానని నష్టం చేస్తున్నందున ఊరుకునేది లేదన్నారు. తన కొడుకు ఆర్‌టిఎ ద్వారా తీసుకున్న ఆదారాలతోనే పోలీసులను సంప్రదించడం జరిగిందని వివరించారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్, డాక్టర్ భీంరావు అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు శివ్వంపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగినది. మండలంలోని శివ్వంపేట, కొంతాన్ పల్లి, దంతాన్ పల్లి ఉసిరికపల్లి, బిజిలిపూర్, గంగాయిపల్లి, పిల్లుట్ల, అల్లీపూర్, రత్నాపూర్, చిన్నగొట్టిముక్కుల, పెద్దగొట్టిముక్కుల, గోమారం, చెన్నాపూర్ గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించి, రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతినిత్యం పాటుపడిన ఒక గొప్ప మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్, అనిల్ గౌడ్, బిజిలిపూర్ చిట్యాల పోచయ్య, దప్పు నర్సిములు, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకలి బిక్షపతి, బొంది శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ నాయక్, సంద్ర శ్రీశైలం, పాల్గొన్నారు.

### కౌడిపల్లి లో



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రంతోపాటు కుకుట్లపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు కుకుట్లపల్లిలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు వెంకటేశం ఉపాధ్యక్షులు జె.అశోక్, కార్యదర్శి ఎం.ప్రతాప్, ఆర్.సామిల్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలనేసి నివాళులర్పించి అలాగే కౌడిపల్లిలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ భారత నిర్మాత భారత సమాజాన్ని సమూలంగా ప్రజా సమీకరించినా ఏకైక గొప్ప సాంఘిక విప్లకారుడు విద్యావేత్త మేధావి మన దేశ రాజ్యాంగ రూపకర్త బహుముకి ఆయన సేవలను చేసిన ఋషి మనందరికీ నేటికీ స్ఫూర్తి దాయకమని ఆయన అడుగుజాడలో నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కుకుట్లపల్లి అంబేద్కర్ యూత్ సంఘం ఉపాధ్యక్షులు జె.అశోక్, కార్యదర్శి ఎం.ప్రసాద్, కోశాధికారి ఆర్.సామిల్, ప్రచార కార్యదర్శి ఎం.రాజు, నాయకులు కాంతారావు ఇక్బాల్, కౌడిపల్లి లో పల్లె బాబు బీస భూషణం, సింగూర్ ఏసు లక్ష్మణ్ హరీష్ సభ్యులు పాల్గొన్నారు.

### పాపన్నపేటలో



**ప్రజాపక్షం/పాపన్నపేట:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బిజెపి మండల అధ్యక్షుడు బీకొండ రాములు అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన పాపన్నపేట తో పాటు మిన్పూర్, యుసుపేట, కొత్తపల్లి, నాగసాన్ పల్లి, రామతీర్థం, మల్లంపేట తో పాటు వివిధ గ్రామాలలో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను పలువురు కొనియాడారు. పాపన్నపేటలో యువ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టగా, పలు గ్రామాలలో డీజే సౌండ్లతో జెండాలు పట్టుకుని బైక్ ర్యాలీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బాబు, యేసు రత్నం, క్రీస్తు దాసు, అంటోనీ, వివిధ యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### రామాయంపేటలో

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట పట్టణంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మెదక్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులతో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు వలసలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతుండగా శివ్వంపేట మండలంలోని పలు గ్రామాల నుండి జిల్లా సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. శబాష్ పల్లి గ్రామానికి చెందిన అయ్యవారి యాదగిరి తన మిత్ర బృందంతో కలిసి నవీన్ గుప్త ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిపోగా కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివ్వంపేట నుండి మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ మెంబర్ దావుద్, కంటాల నాగయ్య, వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు బాసంపల్లి స్వామిగౌడ్, లస్కర్ పాండు,అనిల్ జిల్లా సీనియర్ నాయకులు నవీన్ గుప్త ఆధ్వర్యంలో ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన ఎత్తియేశ్యం తన బృందంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఈసందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రతి ఇంటింటికి సంక్షేమ పలాలను అందించే విధంగా ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయదుంబిందు మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు..

## అంబేద్కర్‌కు నివాళ్లు అర్పించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 జయంతిని పురస్కరిచుకొని ఆదివారం సిద్దిపేట పట్టణంలో మోడ్రన్ బస్టాండ్‌లో అంబేద్కర్ సర్కిల్ వద్ద జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, జిల్లావేల్ఫేర్ అధికారి కవిత, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే భారత రత్న అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు గ్యాదరి రవీందర్, మచ్చ వేణుగోపాల్ రెడ్డి,కనకయ్య, బత్తుల శ్రీనివాస్, కొండం సంపత్, వైస్ చైర్మన్ జంగిటికనకరాజు, ఇస్తారి,సువర్ణ, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. రాష్ట్రఅధ్యక్షులు వలువాయి ఉషా కిరణ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ అధ్యక్షులు బండి నర్సింలు, కెమ్మసారం శ్రీనివాస్, శ్రావణ్ పాల్గొన్నారు.

## విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు అందుకున్న శ్రీనివాస్ నాయి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** నాయి బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి ఆధ్యాత్మికంగా ఎదిగి, హైద్రబాద్ లోని తెలంగాణ టూరిజం హోటల్ ది ప్లాజాలో ఆదివారం జరిగిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది పురస్కారాల్లో నాయిబ్రాహ్మణ ముద్దుబిడ్డ సింగిరాల శ్రీనివాస్‌కు విశిష్ట సేవలకు గాను గౌరవ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీసుధ పెరుగు చేతులమీదుగా అవార్డు లభించడం చాల సంతోషంగా ఉందని, ఇది నాయి బ్రాహ్మణులకు గర్వకారణం అని ఉందని ఉమ్మడి మద్దూరు మండల నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు కోండూరు సతీష్ కుమార్, నాయిబ్రహ్మణ సేవాసంఘం సిద్దిపేట జిల్లా నాయకులు సింగిరాల కనుకయ్య సార్, అలుపుల స్వామి, అన్నారు. గతంలో నేషనల్ అర్చకరత్న పురస్కార అవార్డు, నేడు విశ్వగురు గ్రహీత నాయిబ్రాహ్మణ ముద్దుబిడ్డ సింగిరాల శ్రీనివాస్ జీవితం, పోరాట పటిమను నాయిబ్రహ్మణులు ఆదర్శంగా తీసుకోవాలని నాయిబ్రహ్మణ సేవాసంఘం జిల్లా నాయకులు సింగిరాల కనుకయ్య సార్, జాలిగామ విధ్యాకర్, అలుపుల స్వామి, మాజీ జిల్లా అధ్యక్షులు కోత్వాల్ యాద నరేందర్, కొండూరి సతీష్ కుమార్‌లు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పందిళ్ల శ్రీనివాస్, కొశాధికారి సూరంపల్లి రాజు, ఉపాధ్యక్షుడు కొండూరి అరవింద్‌తో పాటుగా నర్సయ్య, రమేష్, స్వామి,యాదగిరి, నవీన్ పాల్గోంనారు.

## కలెక్టర్‌గా సుపరిచితున్ని .... పార్లమెంటు సభ్యునిగా ఆశీర్వదించండి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** కలెక్టర్‌గా మెదక్ జిల్లాలో అందరికి సుపరిచితున్ని... నేడు మాజీ సిఎం కెసిఆర్ ఆదేశం మేరకు మీ ముందుకు బిఆర్ఎస్ మెదక్ పార్లమెంటు సభ్యునిగా వస్తున్నందున నన్ను ఆదిరించండని మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి కార్యకర్తలను వేడుకున్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్‌లో మర్కుక్, జగదేవ్‌పూర్ మండలాల పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. కలెక్టర్‌గా జగదేవ్‌పూర్, మర్కుక్ మండలానికి వంద సార్లు వచ్చనని, ఇప్పుడు కెసిఆర్ సారథ్యంలో నేడు పార్లమెంటు అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నందున భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను గెలిచిన 30 రోజుల్లో గజ్వేల్ నియోజక వర్గంలో రూ. వంద కోట్లతో పి.వెంకట్రాంరెడ్డి పేరున ట్రస్టు ఏర్పాటు చేసి పేదలకు అండగా ఉంటానని ప్రమాణం చేశారు. ఈ ట్రస్టు ద్వారా నిరుద్యోగులకు ఉచితంగా వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకొనే విధంగా తయారు చేస్తానని తెలిపారు. ఐఎస్, ఐపిఎస్ లాంటి కొర్సులకు శిక్షణ ఇప్పించి వారిని ఉన్నత శిఖరాలకు చేరుకోనే విధంగా ట్రస్టు ద్వారా ఉచిత కోచింగ్ ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కరుణాకర్‌రెడ్డి, ఎంఎల్‌సి యాదవరెడ్డి, జడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, రామచంద్రం, నాయకులు యాదవరెడ్డి, మునీర్, రంగారెడ్డి, సంతోష్‌రెడ్డి, యాదగిరిపాల్గొన్నారు.

## పోల్కంపల్లి యాదగిరి సేవలు మరువలేనిది



**ప్రజాపక్షం/కొండపాక:** ప్రజాసేవకుడిగా, ఉద్యమకారుడుగా ఎంపీటీసీగా చివరి శ్వాస వరకు పనిచేసిన కుకునూరుపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు పోల్కంపల్లి యాదగిరి సేవలు మరువలేమని ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామ్‌రెడ్డి అన్నారు.ఆదివారం రోజున కుకునూర్‌పల్లిలో యాదగిరి ప్రథమ వర్ధంతి సందర్భంగా మాజీ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ ఆధ్వర్యంలో వారి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పటు చేసిన యాదగిరి సంతాప సభలో ఎమ్మెల్సీ డా. వంటేరు యాదవరెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలతో కలిసి నివాళులర్పించారు.ఆయన జ్ఞాపకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, అమరేందర్, అజీముద్దిన్, దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండల కేంద్రంలోని దుద్దెడ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19992000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సంబరాల పేరిట ఆదివారం రోజున స్థానిక వైష్ణవి గార్డెన్లో ఆత్మీయ సమ్మేళన సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూనె కుమార్ యాదవ్, ఆరెపల్లి మహాదేవ్, కాట రమేష్, చంద్రం, శ్రీను, లతా, భాగ్య, సంధ్యా, స్వప్న, నిర్మల, ధన లక్ష్మి, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.